ChimataMusic.com
Patha Patala Parnasala

# గోరంత సూరీడు ఊరంత వెలిగేడు..నీ కంటిలో పాపగా..నాగుండెలో పాటగా

చిత్రం: పెళ్ళి చేసి చూపిస్తాం (1983)

పాడినవారు: బాలు, సుశీల

సంగీతం: రామకృష్ణంరాజు

గీత రచయిత: రాజశ్రీ

---

పల్లవి:

గోరంత సూరీడు ఊరంత వెలిగేడు.. నీ కంటిలో పాపగా.. నా గుండెలో పాటగా

గోరంత సూరీడు ఊరంత వెలిగేడు.. నీ కంటిలో పాపగా.. నా గుండెలో పాటగా

కొనచూపే రాగాలుగా.. చిరునవ్వే తాళాలుగా

కొనచూపే రాగాలుగా.. చిరునవ్వే తాళాలుగా..

చిరునవ్వే తాళాలుగా

ChimataMusic.com
Patha Patala Parnasala

గోరంత సూరీడు ఊరంత వెలిగేడు.. నీ కంటిలో పాపగా..

నా గుండెలో పాటగా

చరణం 1:

సొగసే తూరుపు సింధూరం.. వయసే వాడని మందారం

నిలువెల్లా హరివిల్లై నిలిచే ఆమని నీ రూపం

తొణికే వేకువ నీ పిలుపు.. ఉరికే వెల్లువ నా తలపు

తొలిసంధ్య తొలిసారి పలికే పల్లవి నీ చూపు

నీ దోర అందాల పందిళ్ళలోనా.. తేనెల్ల వానల్లు చిందించుకోనా

నీ కళ్ళ వాకిళ్ళ నీరెండలోనా.. అచ్చట్లు ముచ్చట్లు ఆరేసుకోనా

ఈవేళా.. ఏవేళా.. సాగేను నీ తోడుగా

గోరంత సూరీడు ఊరంత వెలిగేడు.. నీ కంటిలో పాపగా..

నా గుండెలో పాటగా

<u>చరణం 2:</u>

విరిసే పువ్వులు నీకోసం.. వీచే గాలులు నా కోసం

మలిసంధ్య మనకోసం పలికే మంగళ సంగీతం

పడమట ఎర్రని ఆకాశం.. పరిచెను కుంకుమ నీకోసం

పడిలేచే ప్రతి కెరటం కసిగా పొంగెను నాకోసం

నీ నవ్వు లోగిళ్ళ నీడల్లలోనా.. బంగారు కలలన్నీ పండించుకోనా

నీ లేత చెక్కిళ్ళ అద్దాలలోనా.. నా ముద్దు మురిపాలు నే చూసుకోనా

ChimataMusic.com

ఈవేళా.. ఏవేళా.. సాగేను నీ నీడగా

Patha Patala Parnasala

గోరంత సూరీడు ఊరంత వెలిగేడు.. నీ కంటిలో పాపగా.. నా గుండెలో పాటగా

కొనచూపే రాగాలుగా.. చిరునవ్వే తాళాలుగా..

చిరునవ్వే తాళాలుగా

గోరంత సూరీడు ఊరంత వెలిగేడు.. నీ కంటిలో పాపగా.. నా గుండెలో పాటగా